


2 లో

# కొండాపూర్ పీహెచ్‌సీలో అలా వస్తారు.. ఇలా వెళ్తారు!




# సంగారెడ్డి మెదక్

బుధవారం 26 ఆగస్టు 2026   www. praja jyothi news.com   పేజీలు:10





# వెల్దుర్తిమెదక్ రోడ్డు కోసం ఉద్యమ బాట

- 40 గ్రామాల ప్రజల గళం వినిపించేందుకు మహాపాదయాత్రకు సిద్ధం

2 లో

# కల్హేర్‌మాసన్పల్లి రహదారిపై ప్రయాణం నరకప్రాయం !

**కల్హేర్, ఆగస్టు 25: ప్రజా జ్యోతి**

కల్హేర్‌మాసన్పల్లి ప్రధాన రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై ఏర్పడిన భారీ గుంతల కారణంగా ప్రయాణం ప్రమాదకరంగా మారింది. వర్షం కురిసిన సమయంలో గుంతల్లో నీరు చేరడంతో అవి కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రివేళల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



వివరాలు 2లో

# సర్పంచ్ ఆధ్వర్యంలో హరితహారం చెట్లు50కి పైగా చెట్లు తొలగింపు..



- విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్నాయనే సర్పంచ్ చెట్ల తొలగింపు..
- అధికారుల అనుమతి లేకుండానే చెట్ల నరికివేత జరిగిందా?
- ఏపీవో ,టెక్నికల్ అసిస్టెంట్ పై గ్రామస్తుల అనుమానాలు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

కొండాపూర్ మండల పరిధిలోని మన్సాన్పల్లి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా నాటిన హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నాటిన పచ్చని చెట్లకు రక్షణ కల్పించాల్సిన సమయంలో, గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో 50కి పైగా విలువైన చెట్లు తొలగించారనే ఆరోపణలు మన్సన్‌పల్లి గ్రామంలో తీవ్ర చర్చకు దారితీశాయి. విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్నాయనే కారణంతో సర్పంచ్ చెట్లను తొలగించారని గ్రామస్తులు ఆరోపిస్తుండగా, చెట్ల తొలగింపునకు అధికారిక అనుమతులు ఉన్నాయా? సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చారా? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను క్షేత్రస్థాయిలో నిరంతరం పరిశీలించాల్సిన టెక్నికల్ అసిస్టెంట్ విధుల నిర్వహణపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామాన్ని నిత్యం పర్యవేక్షించాల్సిన అధికారి అమావాస్యపున్నమి మాదిరిగా అప్పుడప్పుడు మాత్రమే గ్రామానికి వస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.అదేవిధంగా మండలంలోని దూర ప్రాంత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఏపీఓ కూడా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడంలో విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులు సమయానికి పరిశీలించి ఉంటే, సర్పంచ్ ఆధ్వర్యంలో హరితహారం ద్వారా పెంచిన పెద్ద చెట్లను ఇంత భారీగా తొలగించే పరిస్థితి వచ్చేదా? అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.



## సర్పంచ్ పాత్రపై విచారణకు డిమాండ్

హరితహారం చెట్ల పెంపకం, సంరక్షణకు సంబంధించి బాధ్యత వహించాల్సిన గ్రామ పంచాయతీ, సర్పంచ్ చెట్ల తొలగింపు సమయంలో తీసుకున్న నిర్ణయాలపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. 50కి పైగా చెట్లు తొలగించారనే ఆరోపణలు నిజమైతే, వాటిని తొలగించేందుకు సర్పంచ్‌కు అధికారిక అనుమతులు ఉన్నాయా? ఉన్నట్లయితే ఎవరు ఇచ్చారు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. మిగతా 2 లో

# కల్హేర్‌మాసన్పల్లి రహదారిపై ప్రయాణం నరకప్రాయం !

## - అత్యవసర సేవలకు తీవ్ర ఆటంకం

మొదటిపేజీ తరువాయి

ఈ రహదారిపై ప్రతిరోజూ కనీసం పదిసార్లకుపైగా 108 అంబులెన్స్ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. పాముకాటుకు గురైన వారు, గుండెపోటు వచ్చిన వారు, క్రిమిసంహారక మందులు సేవించి అత్యవసర పరిస్థితిలో ఉన్నవారిని సమీపంలోని పెద్ద ఆసుపత్రులకు తరలించాల్సిన సమయంలో రహదారి గుంతలమయంగా ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు.అత్యవసర చికిత్స కోసం ఆసుపత్రికి తరలించే క్రమంలో అంబులెన్స్ నెమ్మదిగా వెళ్లాల్సి రావడం వల్ల విలువైన సమయం వృథా అవుతోందని, కొన్ని సందర్భాల్లో ఆసుపత్రికి చేరుకునేలోపే రోగులు మృతి చెందిన ఘటనలు కూడా ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రమాదాలకు నిలయంగా రహదారి

కల్హేర్ మండలంలోని పలు గ్రామాలకు ఈ రహదారి ప్రధాన రవాణా మార్గంగా ఉంది. రహదారి దుస్థితి కారణంగా గతంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. పలువురు ప్రమాదాల్లో కాళ్లు, చేతులు, తలకు తీవ్ర గాయాలై శాశ్వతంగా వికలాంగులుగా మారిన ఘటనలు ఉన్నాయని తెలిపారు. ఆ ప్రమాదాల ప్రభావంతో నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు మండలంలో కనిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

ప్రధాన రహదారి ఇంత దారుణంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడిన రహదారి సమస్యపై కనీసం మానవత్వంతోనైనా స్పందించాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.
నిత్యం పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారిపై గుంతల కారణంగా వాహనాలు దెబ్బతింటున్నాయని, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు .

# వెల్దుర్తిమెదక్ రోడ్డు కోసం ఉద్యమ బాట

మొదటిపేజీ తరువాయి

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్ట్ 25:**

మెదక్ ప్రధాన రహదారి అభివృద్ధి కోసం మరోసారి ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఏళ్లుగా అధ్వానంగా మారిన రహదారితో వెల్దుర్తి మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లోని దాదాపు 40 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రాకపోకలు సాగించే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు రోడ్డు పరిస్థితులతో అవస్థలు పడుతున్నారు.వర్షాకాలంలో రహదారి పరిస్థితి మరింత దారుణంగా మారడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లే వారు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు చెబుతున్నారు.ఇప్పటికే 2021లో వెల్దుర్తిమెదక్ రహదారి నిర్మాణానికి సుమారు రూ.18 కోట్లు మంజూరైనప్పటికీ పనులు ముందుకు సాగలేదని వెల్దుర్తి మండలం బీఆర్ఎస్ నాయకులు పేర్కొంటున్నారు. నిధులు మంజూరైన తర్వాత కూడా రోడ్డు నిర్మాణం పూర్తికాకపోవడం పట్ల ప్రజల్లో అసంతృప్తి నెలకొంది.ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, వెల్దుర్తిమెదక్ రహదారిని డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేసి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ వెల్దుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాపాదయాత్ర నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.ఆగస్టు 31 సోమవారం,వెల్దుర్తి నుంచి మెదక్ జిల్లా కలెక్టరేట్ వరకు,బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాపాదయాత్ర కార్యక్రమం నిర్వహించనున్నామని,ఈ మహాపాదయాత్ర కేవలం రాజకీయ కార్యక్రమం కాదని, 40 గ్రామాల ప్రజల రవాణా సమస్యకు పరిష్కారం కోసం చేపడుతున్న ప్రజా ఉద్యమమని ఈ సందర్భంగా వారు తెలిపారు. రహదారి నిర్మాణం పూర్తయితే విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు ఈ ప్రాంత ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.వెల్దుర్తి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, యువత, మహిళలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు, ప్రజా సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాపాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వంచ భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు కోదండ కృష్ణ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శాఖాహారం శ్రీనివాస్ గౌడ్, మండల సర్పంచ్ల పోరం అధ్యక్షుడు కృష్ణ, సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, అశోక రెడ్డి, పట్టణ అధ్యక్షులు జెగ్గ అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అన్ని గ్రామాల సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండాపూర్ పీహెచ్‌సీలో అలా వస్తారు.. ఇలా వెళ్తారు!

మొదటిపేజీ తరువాయి

## - స్టాఫ్ నర్స్ పనితీరుపై తీవ్ర విమర్శలు.. - నెలలో రెండు మూడు రోజులే విధులా?

## - విధులకు హాజరుపై రికార్డుల్లో సంతకాలపై అనుమానాలు.. రోగులతో దురుసు ప్రవర్తనపై ఫిర్యాదులు..

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నప్పటికీ, కొండాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓ స్టాఫ్ నర్స్ పనితీరుపై వస్తున్న ఆరోపణలు విమర్శలకు తావిస్తున్నాయి. దూర ప్రాంతం నుంచి విధులకు వస్తున్న సదరు స్టాఫ్ నర్స్ నెలలో రెండు మూడు రోజులు మాత్రమే విధులకు హాజరవుతున్నారనే ఆరోపణలు మండలంలో చర్చనీయాంశంగా మారాయి.ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారంటూ కొంతమంది రోగులు వాపోతున్నట్లు సమాచారం. నిర్దేశిత సమయానికి విధులకు హాజరు కాకపోయినా, నిత్యం విధులకు హాజరవుతున్నట్లుగా రికార్డుల్లో సంతకాలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో స్టాఫ్ నర్స్ ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి పీహెచ్‌సీలో నెలకొన్నట్లు రోగులు, స్థానికులు ఆరోపిస్తున్నారు.

### నెలలో రెండు మూడు రోజులే విధులా?

విధులకు క్రమం తప్పకుండా హాజరు కావాల్సిన సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చే రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు పేర్కొంటున్నారు. సిబ్బంది హాజరు, విధుల నిర్వహణపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉన్నప్పటికీ, ఇలాంటి ఆరోపణలు రావడం అధికారుల పర్యవేక్షణ తీరుపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతోంది.ఉన్నతాధికారుల అండదండలతోనే ఈ వ్యవహారం కొనసాగుతోందా? అనే అనుమానాలను కొందరు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

### జిల్లా వైద్యాధికారికి నివేదిక

ఈ వ్యవహారంపై కొండాపూర్ మండల వైద్యాధికారి అర్చనను వివరణ కోరగా, తాను ఇటీవలే బాధ్యతలు స్వీకరించానని తెలిపారు. ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ పనితీరుకు సంబంధించిన విషయం ఇటీవలే తన దృష్టికి వచ్చిందని, సదరు స్టాఫ్ నర్స్ ఆసిఫాబాద్ నుంచి విధులకు హాజరవుతున్నారని చెప్పారు. ఈ వ్యవహారంపై జిల్లా వైద్యాధికారికి కూడా నివేదిక పంపినట్లు ఆమె వెల్లడించారు.

### విధులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎప్పుడు?

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రజలకు అత్యంత కీలకమైన వైద్య కేంద్రాలు. ఇలాంటి చోట సిబ్బంది హాజరు, విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని స్థానికులు కోరుతున్నారు. స్టాఫ్ నర్స్‌పై వస్తున్న ఆరోపణలపై హాజరు రిజిస్టర్లు, బయోమెట్రిక్ వివరాలు, విధుల షెడ్యూల్, రోగుల ఫిర్యాదులను పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వాస్తవాలను ప్రజలకు వెల్లడించి అనుమానాలకు తెరదించాలని స్థానికులు కోరుతున్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో హరితహారం చెట్లు 50కి పైగా చెట్లు తొలగింపు..

మొదటిపేజీ తరువాయి

విద్యుత్ వైర్లకు చెట్లు అడ్డుగా ఉంటే వాటిని పూర్తిగా తొలగించకుండా కొమ్మల కత్తిరింపు, ప్రత్యామ్నాయ మార్గాలు, విద్యుత్ భద్రత చర్యలు వంటి పరిష్కారాలను ఎందుకు చేపట్టలేదని వారు ప్రశ్నిస్తున్నారు. హరితహారం పేరుతో నాటిన చెట్లను పెంచి పెద్దవి చేసిన తర్వాత సర్పంచ్ ఆధ్వర్యంలో తొలగించడం వల్ల ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ లక్ష్యానికే విఘాతం కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

మన్సన్‌పల్లి గ్రామంలో తొలగించిన చెట్ల సంఖ్య, వాటి వివరాలు, తొలగింపునకు సంబంధించిన అనుమతులు, సర్పంచ్ తీసుకున్న నిర్ణయం, విద్యుత్ శాఖ అధికారుల సూచనలు, ఎన్ఆర్ఈజీఎస్ అధికారుల పర్యవేక్షణ తదితర అంశాలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.హరితహారం చెట్లను సంరక్షించాల్సిన సమయంలో సర్పంచ్ ఆధ్వర్యంలోనే ఈ పరిస్థితి ఏర్పడిందా? లేక నిబంధనలకు విరుద్ధంగా చెట్ల తొలగింపునకు మరెవరైనా సహకరించారా? అన్నది విచారణలో తేలాల్సి ఉంది. ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి పెంచిన హరితహారం చెట్లను ధ్వంసం చేసిన ఘటనపై నిజానిజాలను వెలికితీసి, సర్పంచ్‌తో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మన్సన్‌పల్లి గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పుస్తెలతాడు రికవరీ చేసిన పోలీసు అధికారులు



మెదక్ (ప్రజా జ్యోతి)

వృద్ధి ర్యాలీ ఇంట్లోకి చొరబడి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్ కెళ్ళినా చోరీ కేసును మెదక్ టౌన్ పోలీసులు ఛేదించాలి ఈ సందర్భంగా మెదక్ పట్టణ ఇన్స్పెక్టర్ మహేష్ మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో సాయి నగర్ కాలనీకి చెందిన 68 ఏళ్ల బాలిశెట్టి సులోచన ఇంట్లో ఒంటరిగా నివసిస్తున్నారు ఈనెల 22వ తేదీ అర్ధరాత్రి సుమారు రెండు గంటల 40 నిమిషాల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఇంటి తలుపులు కొట్టాడు సులోచన తలుపు తెరవగానే బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించి నిందితుడు ఆమె మెడలో ఉన్న సుమారు నాలుగు తులాల రెండు వరుసలా బంగారు పుస్తెలతాడును లాక్కెళ్ళేందుకు ప్రయత్నించగా ఈ క్రమంలో సులోచన బంగారు గొలుసును గట్టిగా పట్టుకోవడంతో అది తెగిపోయింది కొంత బంగారం ఆమె చేతిలో మిగలగా మిగిలిన ఆభరణాన్ని నిందితుడు తీసుకొని అక్కడి నుండి పరారయ్యాడు ఆమె కేకలు విని పై అంతస్తులు నివసిస్తున్న అల్లుడు లింగా గౌడ్ కిందకు వచ్చే లోపే నిందితుడు పరారైనట్లు పోలీసులు తెలిపారు చోరీకి గురి అయిన బంగారు ఆభరణం విలువ సుమారు 4.5 లక్షల్లో ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు బాధితురాలు కుమారుడు సంతోష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 378/2026 క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మెదక్ పట్టణంలో బంగారు దుకాణాలపై కూడా పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు ఈ క్రమంలో సోమవారం దాయర స్ట్రీట్ వద్దా పోలీస్ వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వచ్చిన వ్యక్తి పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించాడు దీంతో పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని విచారించ మొగులయ్య( 34 )తండ్రి చంద్రయ్య తొగిట గ్రామం హవేలీ ఘన్పూర్ మండలం గుర్తించారు విచారణలో




సులోచన ఇంట్లోకి ప్రవేశించి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కెళ్ళినట్లు నిందితుడు అంగీకరించడు. పోలీసులు తెలిపారు చోరీచేసిన బంగారని విక్రయించి డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో మెదక్ పట్టణానికి వస్తున్నా క్రమంలో పోలీసులు పట్టుకున్నట్లు వెల్లడించారు గతంలో ఆటో దొంగతనం రేషన్ బియ్యం అక్రమ తరలింపు సంబంధిత కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు నిందితుడి నుండి చోరీకి గురైన బంగారు ఆభరణాన్ని స్వాధీనం చేసుకొని తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## - పచ్చదనం పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలి

## - మొక్కల పెంపకంతో పచ్చని భవిష్యత్తుకు బాటలు- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మెదక్ (ప్రజా జ్యోతి)

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు కృషి చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపునిచ్చారు.వన మహోత్సవం సందర్భంగా మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో డీఎఫ్ఓ జి.జి., డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులతో కలిసి కలెక్టర్ ప్రతిమా సింగ్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో వన మహోత్సవం కింద 31 లక్షల 95 వేల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 19 లక్షల 43 వేల 654 మొక్కలు నాటి 60.83 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో మొక్కలు, అడవులు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతిని పరిరక్షించే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, అవి వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించాలని పిలుపునిచ్చారు.నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థినులు, అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రామాయంపేటలో ఘనంగా వన మహోత్సవం

మెదక్ (ప్రజాజ్యోతి)

రామాయంపేట పట్టణంలోని స్వామి వివేకానంద పాఠశాలలో మంగళవారం ఉదయం అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. విద్యార్థులకు మొక్కల ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణపై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్దవిగా చేసే బాధ్యత కూడా మనందరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలి: - హరీష్ రావు

అందోల్, ఆగస్టు 25, (ప్రజాజ్యోతి):

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అశోక్ గౌడ్ జన్మదిన వేడుకలు మంగళవారం హైదరాబాద్‌లోని మాజీ మంత్రి హరీష్ రావు నివాసంలో ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతితో కలిసి అశోక్ గౌడ్ హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హరీష్ రావు అశోక్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. అనంతరం పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, మరికొంతకాలం ఓపికతో పనిచేస్తే మంచి రోజులు వస్తాయని అన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాజేందర్‌రావు, మాజీ ఏఎంసీ డైరెక్టర్ మధు, మాజీ వార్డు సభ్యుడు మహేందర్ గౌడ్, నాయకులు లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతిరెడ్డిని కలిసిన మెదక్ మండల నాయకులు

## - పార్టీ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చ

మెదక్ (ప్రజా జ్యోతి)



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని మెదక్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్వీ మెదక్ నియోజకవర్గ నాయకులు గంజి నవీన్ ఆధ్వర్యంలో జానకంపల్లి, చిట్యాల, సంగాయిగూడ గ్రామాల మాజీ సర్పంచ్‌లు సంగమేష్, వెంకటేష్, రవి, మాజీ ఎంపీటీసీ మల్లేశం తిరుపతిరెడ్డి నివాసంలో ఆయనతో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, పార్టీ బలోపేతం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి విస్తృతంగా నిర్వహించాలని, యువతను పార్టీ కార్యక్రమాల్లో మరింత భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు.ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధిరాములు, మల్లయ్య, దుర్గా నాయక్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు







మెదక్ (ప్రజాజ్యోతి)

మెదక్ జిల్లా టూరిజం అభివృద్ధిపై మంగళవారం కలెక్టరేట్‌లో మొదటి విడత టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడారు. రూ.7 కోట్ల రూపాయలతో ఏడుపాయల ఆవరణలో 12 కాటేజీల నిర్మాణం చేపట్టేందుకు సంబంధించి టూరిజం శాఖ ద్వారా స్థల పరిశీలన పూర్తి చేసి నిర్మాణ బాధ్యతలను టూరిజం, జిల్లా పంచాయతీ శాఖకు అప్పగించే కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.మెదక్ ఫోర్టు అభివృద్ధిలో భాగంగా ప్రధాన రక్షణ, సెక్యూరిటీ గార్డ్స్ నియామకం, టూరిస్ట్ గైడ్ ఏర్పాటు, హౌస్ కీపింగ్, యాత్రికుల టికెట్, పార్కింగ్ అంశాలపై చర్చించారు. ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటన్నింటినీ ఆధీనంలోకి తీసుకుని పరిశీలించి రక్షణ కంచె నిర్మించి ఫోర్టు ఏరియాలో పార్కింగ్ కనుకూలంగా తీర్చిదిద్దాలని సూచించారు.ఏడుపాయలలో మెదక్ మున్సిపల్ కమిషనర్ బాధ్యతగా తీసుకోవాలని కమిటీ నిర్ణయించింది. మెదక్ జిల్లాలో ఉన్న మెదక్ ఫోర్టు, ఏడుపాయల వన దుర్గ భవాని దేవాలయం, పోచారం, వెల్దుర్తి, నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్క్ తదితర పర్యాటక ప్రాంతాల్లో ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేసి సందర్శకులకు నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో మొబైల్ ఫుడ్ వాహనాలు ఏర్పాటు చేసి కార్యక్రమాలతో పాటు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.యాత్రికుల వీక్షణకు సంబంధించి రహదారుల్లో హెరిటేజ్ డిఫరెంట్ సూచనలను పరిగణనలోకి తీసుకుని మెదక్ ఫోర్టు వీక్షణకు యాత్రికులకు పెద్దలకు 20 రూపాయలు, పిల్లలకు 5 రూపాయలు టికెట్ ధర నిర్ణయించడం జరిగిందన్నారు.

సెక్యూరిటీ గార్డ్ నియామకాల విషయంలో ఏజెన్సీల ద్వారా తీసుకోవాలని మెదక్ మున్సిపల్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కమిటీ నిర్ణయించింది. చారిత్రాత్మక ప్రదేశాల్లో గైడ్లను నియమించి మెదక్ టూరిజం అభివృద్ధి యాత్రికులకు పూర్తి సమాచారంతో చారిత్రాత్మక వైభవాన్ని కళ్ళకు కట్టినట్టు అందించే విధంగా చర్యలు తీసుకునేలా ప్రణాళిక రూపొందించామన్నారు హోం స్టే సంబంధించి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వయం శాఖ మహిళా సంఘాల నుండి గుర్తించి శిక్షణ ఇచ్చి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు మెదక్ జిల్లా టూరిజం అభివృద్ధి నలు దిక్కుల చాటే విధంగా చారిత్రాత్మక వైభవం సంతరించుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక (టూరిజం) మరియు సంస్కృతి శాఖ మంత్రిగా జూపల్లి కృష్ణారావు ఆదేశాలు మెదక్ నియోజకవర్గం మైనంపల్లి రోహిత్ రావు సహాయ సహకారాలు టూరిజం సెక్రటరీ వాణి ప్రసాద్ సహాయ సహకారాలు సూచనలు స్వదేశీ దర్శన్ లో కేంద్రం ద్వారా నిధులు మంజూరు ఎంపీ చురవ వీరందరూ సహకారంతో టూరిజం అభివృద్ధి వడివడిగా ముందుకు పోతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ జోజి డిఆర్డిఓ శ్రీనివాస్ రావు టూరిజం అధికారి రమేష్ ఈడీఎం సందీప్ డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు మెదక్ మున్సిపల్ కమిషనర్ నవీన్ ఈ సమావేశానికి హైదరాబాద్ నుండి వర్చువల్ గా రాష్ట్ర పర్యాటక శాఖ సహాయ సంచాలకులు ఓం ప్రకాష్ హెరిటేజ్ డిపార్ట్మెంట్ టెక్నికల్ డైరెక్టర్ డి మల్లు తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఈడీ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతతోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యం

## - నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి







**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఆగస్టు 25:**

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతూ కుటుంబాలకు, సమాజానికి అండగా నిలవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. వెల్దుర్తి మండల మహిళా సమైక్య కార్యాలయంలో మంగళవారం ఏపిఎం సుభాష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ వార్షిక సర్వసభ్య సమావేశం (జనరల్ బాడీ) కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మహిళా సంఘాల ద్వారా మహిళల్లో పొదుపు, ఆర్థిక క్రమశిక్షణ, స్వయం ఉపాధి వంటి అంశాలపై అవగాహన పెరగడం అభినందనీయమన్నారు. మహిళలు కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి, చిన్నతరహా పరిశ్రమలు, వ్యాపార రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు.మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని మరింత ఆర్థికంగా బలోపేతం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే కుటుంబాల ఆర్థిక పరిస్థితితో పాటు గ్రామాల అభివృద్ధి కూడా వేగవంతమవుతుందని అన్నారు.మహిళల అభ్యున్నతికి అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని, మహిళా సంఘాల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మహిళా సమైక్య ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, సంఘాల అభివృద్ధి, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.సమావేశానికి తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో విగ్నేష్, సర్పంచ్ దండెం ఆదర్శ్, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలసాహిత్య సృజన కార్యక్రమాలు ఘనంగా

**మెదక్ (ప్రజాజ్యోతి)**

శాంతావసంతా ట్రస్టు, తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న బాలసాహిత్య కార్యక్రమాల్లో భాగంగా మెదక్ జిల్లా హవేలీ ఘనాపూర్, మెదక్, కొల్చారం మండలాల తెలుగు పాఠశాల సముదాయ సమావేశ కేంద్రాల్లో విద్యార్థులకు ఉచితంగా రచనా కళా పుస్తకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ఆర్‌బీవీ జనరల్ మేనేజర్ హేమలత గారిచే రచన కళ పుస్తకాన్ని ఆవిష్కరించారు. యం.ఇ.బి ముద్దెహోస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆర్‌బీవీ జనరల్ మేనేజర్ హేమలత మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు బాలసాహిత్యం ఎంతో దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవర్చుకోవడంతో పాటు తమ ఆలోచనలను రచనల రూపంలో వ్యక్తీకరించాలని సూచించారు.తెలుగు భాషాభిమానాన్ని పెంపొందిస్తూ విద్యార్థుల్లో రచనా నైపుణ్యాలను వెలికితీయడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌బీవీ అధికారులు రాజేశం, ఎల్లయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శశికుమార్, అశోక్, ఉప్పాసి, రాజు, నరేష్, యాదగిరి, రామానుజ, శ్రీలత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ లో విలీనమైన గ్రామాలలో ఉపాధి హామీ పనులను పునర్ ప్రారంభించాలి

## - పనులు లేక ఇబ్బందులకు గురవుతున్న పేదలు

## - కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన రకంగా పట్టణాల్లో ఉపాధి పనులను ప్రారంభించాలి

## - సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్

**జహీరాబాద్, ఆగస్టు 25(ప్రజా జ్యోతి న్యూస్)**





మున్సిపల్ లో విలీనం చేసిన గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేయించాలని, వ్యవసాయ పొలాల్లో, ఇతర పనులు లేక పేద ప్రజలు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవు తున్నారని, పేదలకు ఉపాధి పనులు లేక పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురి కావడమే కాకుండా ఆర్థికంగా బలహీన పడుతున్నారని, తక్షణమే విలీన గ్రామాల్లో కూడా ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, 2023 లో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పట్టణాల్లో కూడా ఉపాధి పనులను చేపడుతామన్న హామీని అమలు చేయాలని సిపిఎం జహీరాబాద్ ఏరియాకమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జహీరాబాద్ మున్సిపల్ పరిధి లోని 7వ వార్డు నెంబర్ వార్డు హోతి (కే)లో పలువురు కూలీలు, పేదలతో మాట్లాడిన సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ బలవంతంగా మున్సిపల్ లో విలీనం చేయడమే కాకుండా పేదలకు ఎంత గానో ఉపయోగపడే ఉపాధి హామీ పనులను నిలిపివేయడం, దానికి ప్రత్యామ్నాయంగా ఎలాంటి పనులు చూపకపోవడం పేద ప్రజలు పెద్ద ఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారని ఆర్థికంగా ఇబ్బంది పడుతూ విద్య వైద్య సౌకర్యాలకు నోచుకోవడం లేదని దినదిన గండంగా గడపాల్సి వస్తుందని అన్నారు. ఇటు వ్యవసాయంలో అటు ఇతర పనులు దొరకక ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు ప్రభుత్వం తక్షణమే 2023 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం పట్టణాల్లో ఉపాధి పనులను అమలు చేయాలని ఉపాధి హామీ పథకాన్ని పునర్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మహేశ్వర్ గ్రామస్తులు శ్రీనివాస్, విశ్వనాథ్, సత్తెమ్మ, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత ఆలయం దిశగా కీలక అడుగు..

## - భక్తితో పాటు సామాజిక బాధ్యత..

## తూప్రాన్ సీఐ వెంకటరాజ గౌడ్

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి), ఆగస్టు 25:**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని ప్రసిద్ధ కాళికామాత అమ్మవారి ఆలయం భక్తులతో సందడిగా మారుతోంది. తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.శ్రావణమాసం ప్రత్యేక బోనాల సందర్భంగా ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలనే ఉద్దేశంతో తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజ గౌడ్ 100 ప్లాస్టిక్ రహిత స్టీల్ ప్లేట్లను ఆలయానికి బహూకరించారు. అన్నదాన కార్యక్రమాల్లో భక్తులకు వీటిని వినియోగించాలని సూచించారు.ఈ సందర్భంగా సీఐ వెంకటరాజ గౌడ్ మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచే దుర్గామాత మాల ధరించే ఆధ్యాత్మిక అనుబంధం తనకు ఉందని తెలిపారు. కాళికామాత అమ్మవారి ఆశీస్సులు భక్తులందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి, అవసరమైన సహాయ సహకారాలకు ఎల్లప్పుడూ తన వంతు తోడ్పాటు అందిస్తానని చెప్పారు.ప్లాస్టిక్‌కు దూరం, పర్యావరణానికి రక్షణ అనే సందేశంతో సీఐ చేసిన ఈ కార్యక్రమంపై పలువురు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాళికామాత దేవాలయ స్థాపకులు సత్యనారాయణ దంపతులు, వెల్దుర్తి ఎస్సై కర్ణాకర్ రెడ్డి, చేగుంట ఉపసర్పంచ్ రఫిక్, చేగుంట నాయకులు ఇసుక శ్రీనివాస్, పరంజ్యోతి, అల్వాల్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షురాలు శ్రీదేవి, నాలా చెరువు నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలకు రక్షణే.. పర్యావరణానికి శ్రీరామరక్ష

**అందోల్, ఆగస్టు 25, (ప్రజాజ్యోతి):**

పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సర్పంచ్ సునీత మహిపాల్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా కన్సాన్‌పల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేరి వెంకటరెడ్డితో కలిసి ఆమె మొక్కలు నాటారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలంటే నాటిన ప్రతి మొక్కను కాపాడాలని సూచించారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. కార్యక్రమంలో నాయకులు శేరి వెంకటరెడ్డి, మహిపాల్, కార్యదర్శి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, టెక్నికల్ అసిస్టెంట్, గ్రామస్తులు పాల్గొన్నారు.




# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

## - భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడమే వన మహోత్సవం లక్ష్యం:

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**సంగారెడ్డి ప్రజా జ్యోతి ఆగస్టు 25:-**

వన మహోత్సవంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని తారా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. మొక్కలను నాటడం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా, వాటిని నిరంతరం సంరక్షించి పెద్దవిగా పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెట్లు పెరిగితేనే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం అందుతుందని పేర్కొన్నారు.వన మహోత్సవంలో భాగంగా జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, యువత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటుతున్నారని చెప్పారు.అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఇంటి వద్ద ,పరిసరాలలో నాటుకునేలా అవసరమైన మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. దీనివల్ల ప్రతి ఇంటి పరిసరాల్లో పచ్చదనం పెంపొందడంతో పాటు పట్టణాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.జిల్లాలో నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేపడుతున్నామని, తద్వారా మొక్కల వివరాలను నమోదు చేసి వాటి సంరక్షణపై పర్యవేక్షణ కొనసాగిస్తామని పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి, భావితరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణాన్ని అందించేందుకు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్ రెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ లలితాదేవి, పీసీబీ అధికారి విజయలక్ష్మి, హౌసింగ్ పీడీ చలపతిరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, తహసీల్దార్ జయరాం నాయక్, అటవీ శాఖ అధికారులు, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల భవిష్యత్తుకు విద్యే బలం

**రాయికోడ్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**



బాలికల విద్య,రక్షణ,సాధికారతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా రాయికోడ్ కేజీబీవీలో మిషన్ శక్తిబేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా మహిళా సాధికారత సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో బాలికల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రతి ఆడపిల్లకు నాణ్యమైన విద్య అందేలా చూడటంతో పాటు,వారి భద్రతకు అన్ని వర్గాల ప్రజలు బాధ్యత వహించాలని సూచించారు. లింగ వివక్ష,బాలికలపై వివక్షను పూర్తిగా నిర్మూలించేందుకు సామాజిక చైతన్యం అవసరమన్నారు.బాలికలు చదువులోనే కాకుండా క్రీడలు,సాంస్కృతిక,సామాజిక రంగాల్లో కూడా ప్రతిభ కనబరచాలని ఆయన ఆకాంక్షించారు.క్రీడల్లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం,మానసిక ఉల్లాసం పెరుగుతాయని తెలిపారు.బాలికలకు సమాన అవకాశాలు కల్పిస్తే వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయగలరని పేర్కొన్నారు.బాలికల విద్యను ప్రోత్సహించడం,భద్రతపై అవగాహన కల్పించడం,భ్రూణహత్యలను అరికట్టడం,లింగ వివక్షను రూపుమాపడం వంటి అంశాలపై కార్యక్రమంలో అవగాహన కల్పించారు.కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఇడి.జగదీశ్వర్,జహీరాబాద్ సీడీపీఓ సుశీల, ఎంపీడీఓ షరీఫ్, మెడికల్ ఆఫీసర్ నిఖిల, కేజీబీవీ దీపిక,ఎస్సై చైతన్య కిరణ్,సర్పంచ్ రాధ తుక్కారం,సఖి కేంద్రం సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

# దీక్షతో ఆధ్యాత్మిక చైతన్యం

## - భవాని మాతసేవాలాల్ మహారాజ్

### దీక్ష కరపత్రం ఆవిష్కరణ

**అందోల్, ఆగస్టు 25, (ప్రజాజ్యోతి):**

బంజారా గిరిజన సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు కుటుంబాల్లో భక్తి భావాన్ని బలోపేతం చేసేలా భవాని మాతసేవాలాల్ మహారాజ్ దీక్షకు పిలుపునిచ్చారు. విజయదశమి, లలిత్ పంచమి పర్వదినాలను పురస్కరించుకుని చేపట్టనున్న దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం ఆల్ ఇండియా బంజారా లంబాడ శక్తిపీఠ్ జాతీయ సహాయ కార్యదర్శి రాథోడ్ విఠల్ మహారాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాల్లోని ప్రతి ఇంటి నుంచి భక్తులు దీక్షలో భాగస్వాములు కావాలని కోరారు. దీక్ష ద్వారా మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చింతన, భక్తి భావం పెంపొందుతాయని పేర్కొన్నారు. బంజారా సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను భవిష్యత్ తరాలకు అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని అన్నారు.

**దీక్ష తేదీలు ఇలా..**

41 రోజుల దీక్ష సెప్టెంబర్ 5 నుంచి, 21 రోజుల దీక్ష సెప్టెంబర్ 25 నుంచి, 11 రోజుల దీక్ష అక్టోబర్ 5 నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. అక్టోబర్ 15న లలిత్ పంచమి సందర్భంగా మహారాష్ట్రలోని పౌరాదేవి వద్ద దీక్ష విరమణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోవర్ధన్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ నాయక్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు, రవీందర్ నాయక్, విశ్రాంత జిల్లా అధికారులు ఖోల విఠల్, జాదవ్ గోవింద్‌రావు, మూడ్ గోపాల్, రఘు నాయక్, సంతోష్, విస్లావత్ రాజు నాయక్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



# పవర్ బ్యాంక్ పేలి నాలుగవ తరగతి బాలుడికి తీవ్రగాయాలు

**జహీరాబాద్, ఆగస్టు 25 (ప్రజా జ్యోతి న్యూస్)**

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం కొత్తూరు (డి) గ్రామంలో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. ఉదయం పాఠశాలకు వెళ్లే దారిలో చెత్తకుప్పలో లభించిన ఒక పవర్ బ్యాంక్‌ను రాకేష్ అనే నాల్గో తరగతి విద్యార్థి ఆసక్తిగా చూసి తన జేబులో పెట్టుకున్నాడు. రాకేష్ పాఠశాలకు చేరుకుని తరగతి గదిలో కూర్చున్న కొద్దిసేపటికే జేబులోని పవర్ బ్యాంక్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోయింది. దింతో గదిలోని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఉపాధ్యాయులు వెంటనే స్పందించి అస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో రాకేష్ పొట్ట, తొడ భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి. పాఠశాల సిబ్బంది వెంటనే సమాచారం అందించడంతో బాలుడిని సంగారెడ్డి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు.



# కొండెక్కిన చక్కెర.. కిలో రూ.70

## - ధరల పెరుగుదలతో సామాన్యులపై అదనపు భారం

## - టీ నుంచి స్వీట్ల వరకు ప్రభావం -చాయ్ ధర రూ.15కు చేరిక

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, ఆగస్టు 25:**

నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న వేళ చక్కెర ధర కూడా కొండెక్కింది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో చక్కెర రూ.70 వరకు విక్రయిస్తుండటంతో సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కూరగాయలు, పప్పులు, వంట నూనెల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు చక్కెర ధర పెరుగుదల మరింత భారంగా మారింది. కొద్దిరోజుల క్రితం వరకు తక్కువ ధరకు లభించిన చక్కెర ప్రస్తుతం కిలో రూ.70కు చేరడంతో నెలవారీ ఇంటి బడ్జెట్‌పై ప్రభావం పడుతోందని వినియోగదారులు చెబుతున్నారు. నెలకు 3 నుంచి 5 కిలోల చక్కెర వినియోగించే కుటుంబాలకు పెరిగిన ధర అదనపు ఖర్చుగా మారింది.

**చాయ్ ధర రూ.15కు..**

చక్కెర ధర పెరుగుదల ప్రభావం టీ దుకాణాలపైనా పడుతోంది. ఇప్పటికే గ్యాస్ ధరలు, ఇతర ముడిసరుకుల వ్యయంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న టీ వ్యాపారులు ప్రస్తుతం కట్టెల పొయ్యిపై చాయ్ తయారు చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. చక్కెర ధర పెరగడంతో పలు ప్రాంతాల్లో ఒక కప్పు చాయ్ ధర రూ.15కు చేరింది. దీంతో రోజువారీగా టీ తాగే వినియోగదారులపై కూడా అదనపు భారం పడుతోంది.

**స్వీట్లు, బేకరీ ఉత్పత్తులపై ప్రభావం**

చక్కెర ధర పెరగడంతో స్వీట్ షాపులు, బేకరీలు, హోటళ్లలో తయారయ్యే వివిధ ఆహార పదార్థాల తయారీ ఖర్చులు పెరుగుతున్నాయి. ముడిసరుకు ధరలు ఇదే స్థాయిలో కొనసాగితే కొన్ని ఉత్పత్తుల ధరలను పెంచాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వ్యాపారులు చెబుతున్నారు. దీని ప్రభావం చివరకు వినియోగదారులపైనే పడే అవకాశం ఉంది.





**ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి**

చక్కెర ధరలు ఎందుకు పెరిగాయో అధికారులు పరిశీలించాలని వినియోగదారులు కోరుతున్నారు. మార్కెట్‌లో అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతకు ఆస్కారం లేకుండా తనిఖీలు చేపట్టి ధరలను నియంత్రించాలని డిమాండ్ చేస్తున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా మార్కెట్‌పై నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఉపశమనం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామ పంచాయతీలు ప్రాధాన్యతనివ్వాలి...

## - అనంతసాగర్‌లో విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పబ్లిక్ సమావేశం...

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో గ్రామ పంచాయతీలు కీలక పాత్ర పోషించాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ప్రతినిధులు సూచించారు. కొండాపూర్ మండలం అనంతసాగర్ గ్రామ చావిడిలో గ్రామ సర్పంచ్ నర్సింలు ఆధ్వర్యంలో మంగళవారం "ప్రభుత్వ విద్య బలోపేతం మన గ్రామ బాధ్యత" అనే అంశంపై పబ్లిక్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణ, రాష్ట్ర సహాధ్యక్షులు వై. అశోక్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. లక్ష్మి, ఎ. మానస, కార్యదర్శి చంద్రారెడ్డి, గ్రామ పంచాయతీ సభ్యులు జయప్రకాష్, రాములు, గురుకిరణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం. లక్ష్మయ్య యాదవ్ (బాలుర ఉన్నత పాఠశాల), వీణాధరి (బాలికల ఉన్నత పాఠశాల), అదిరాజ్ (ప్రాథమిక పాఠశాల) మాట్లాడుతూ తమ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యున్నత అర్హతలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు పూర్తి నిబద్ధత, జవాబుదారీతనంతో విద్యాబోధన అందిస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర సహాధ్యక్షులు వై. అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగానికి ప్రభుత్వం బడ్జెట్‌లో కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాలను మూసివేయకూడదని,



ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులు, నియంత్రణలేని వసూళ్లను ప్రభుత్వం తక్షణమే అదుపు చేయాలని కోరారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను కాపాడుకోవడంలో, బలోపేతం చేయడంలో గ్రామ సర్పంచ్ పాత్ర ఎంతో కీలకమన్నారు. గ్రామ పంచాయతీలు ప్రభుత్వ విద్యకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ సర్పంచ్ నర్సింలుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై సర్పంచ్ నర్సింలు, గ్రామ పంచాయతీ సభ్యులు స్పందిస్తూ అనంతసాగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యా పరిరక్షణ కమిటీ ప్రతినిధులు గ్రామంలోని మూడు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రత్యేక శిక్షణ. ఏ పి యం. వంశీకృష్ణ





**కల్హేర్. 25.ఆగస్టు. ప్రజా జ్యోతి.**

కల్హేర్ మండలం ఇందిరానగర్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం

ఇందిరానగర్: స్వయం సహాయక సంఘాల(ఎస్. హేజ్.జి) బలోపేతం, సమర్థవంతమైన నిర్వహణ, సభ్యుల సామర్థ్య పెంపు లక్ష్యంగా కల్హేర్ మండలం ఇందిరానగర్‌లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సెర్ప్ ఎస్పీఎం బీమయ్య, డీపీఎం జాన్ కెన్నెడీ, ఏపీఎం.శివకుమార్ పాల్గొని సభ్యులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.స్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేయడం, సభ్యుల మధ్య ఐక్యతను పెంపొందించడం, సంఘ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించడం, పొదుపు మరియు అంతర్గత రుణాల ద్వారా సభ్యుల ఆర్థిక స్థితిని మెరుగుపరచడం వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. అలాగే సంఘాల రికార్డులను సక్రమంగా నిర్వహించడం, సభ్యులందరి భాగస్వామ్యంతో నిర్ణయాలు తీసుకోవడం, సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక, సామాజిక సాధికారత కల్పించడం వంటి అంశాలను వివరించారు.

ఈ సందర్భంగా ఎస్పీఎం బీమయ్య మాట్లాడుతూ , స్వయం సహాయక సంఘాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు పునాదిగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రతి సంఘం చురుకుగా పనిచేస్తూ సభ్యులందరికీ ప్రయోజనం కలిగేలా ముందుకు సాగాలని సూచించారు. డీపీఎం. జాన్ కెన్నెడీ మాట్లాడుతూ, సంఘాల పనితీరును మెరుగుపరచడానికి సభ్యులు సమష్టిగా కృషి చేయాలని, ప్రభుత్వ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏపీఎం. శివకుమార్ మాట్లాడుతూ , సంఘాల స్థాయిలో సభ్యులకు అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం అందిస్తూ వాటిని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వంశీకృష్ణ, సీసీ కల్పన, సీఆర్పీలు సంధ్యారాణి, ప్రమీల, వీవో ఏ శంకర్ నాయక్, వీవో ప్రెసిడెంట్ లక్ష్మీతో పాటు ఇందిరానగర్‌కు చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మొక్క నాటడం కాదు.. సంరక్షణే అసలు లక్ష్యం

**అందోల్, ఆగస్టు 25, (ప్రజాజ్యోతి):**

వనమహోత్సవం పేరుతో మొక్కలు నాటడానికే పరిమితం కాకుండా, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెద్దవిగా పెంచడమే అసలు లక్ష్యంగా ఉండాలని అధికారులు సూచించారు. సంగుపేట గ్రామపంచాయతీ పరిధిలోని పల్లె ప్రకృతి వనంలో మండల ప్రత్యేక అధికారి శ్రీ కిషన్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం, పశువుల నుంచి రక్షించడం, ఎండిపోకుండా సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మొక్కల సంఖ్య కంటే అవి ఎంతమేరకు బతికి పెరిగాయన్నదే వనమహోత్సవం విజయానికి కొలమానంగా నిలవాలని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, ఎంపీవో, ఏపీఓ, టీఏ, పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ఏతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# పట్లోళ్ల కిష్టారెడ్డి సేవలు చిరస్మరణీయం

## -11వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు







**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 25:**

నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే దివంగత పట్లోళ్ల కిష్టారెడ్డి సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే, దివంగత పట్లోళ్ల కిష్టారెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని మా ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పంచాగమ గ్రామంలోని పట్లోళ్ల కిష్టారెడ్డి సమాధి వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ.. తన తండ్రి, దివంగత మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్టారెడ్డి నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి కష్టసుఖాల్లో అండగా నిలిచిన నాయకుడిగా కిష్టారెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం కిష్టారెడ్డితో కలిసి పనిచేసిన మాజీ సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని, ప్రజాసేవను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పట్లోళ్ల కిష్టారెడ్డి సేవా వారసత్వాన్ని కుటుంబ సభ్యులు ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని, ఆయన చూపిన బాటలో నడుస్తూ ప్రజలకు మరింత సేవ చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, మాజీ డీసీసీ చైర్మన్ జైపాల్‌రెడ్డి, పీసీసీ సభ్యులు కర్నె శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షెట్కార్, సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, కిష్టారెడ్డి అభిమానులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జనరల్ బాడీ సమావేశం

**అందోల్, ఆగస్టు 25, (ప్రజాజ్యోతి):**

గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయం కీలకమని వట్పల్లి మండల జనరల్ బాడీ సమావేశం చాటి చెప్పింది. మండల కేంద్రంలోని రైతువేదికలో స్పెషల్ ఆఫీసర్ సూర్యారావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామాల్లోని అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు.తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ, మౌలిక వసతులతో పాటు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.గ్రామాల వారీగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలను అన్వేషించడం సమావేశంలో ప్రధానంగా కనిపించింది. అభివృద్ధి పనుల్లో జాప్యానికి తావులేకుండా శాఖల మధ్య సమన్వయం పెంచాలని సూచించారు.

కొంతమంది సర్పంచులు సమావేశానికి హాజరు కాకపోయినా, హాజరైన ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు తమ గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో జనరల్ బాడీ సమావేశం అభివృద్ధికి వేదికగా నిలిచింది.





# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

- కంగ్టి సిఐ వెంకట్ రెడ్డి

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 25:

కంగ్టి మండలంలో సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ వెంకటరెడ్డి సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి కిసాన్ పథకం, ఎలక్ట్రానిక్ కేవైసీ, బ్యాంకుల పేరుతో మొబైల్ ఫోన్లకు వచ్చే అనుమానాస్పద అనువర్తన ఫైళ్లు, లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవవద్దని హెచ్చరించారు.ఇటీవల కంగ్టి మండలానికి చెందిన ఓ వ్యక్తికి ప్రధానమంత్రి కిసాన్ పథకం పేరుతో ఓ ఫైల్ రావడంతో దాన్ని తెరిచాడు. దీంతో అతని మొబైల్ ఫోన్ సైబర్ నేరగాళ్ల నియంత్రణలోకి వెళ్లింది. అనంతరం అతని బ్యాంకు ఖాతా నుంచి మూడు విడతల్లో మొత్తం రూ.97 వేల నగదు డెబిట్ అయిందన్నారు. విషయాన్ని గుర్తించిన బాధితుడు వెంటనే ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు నగదును నిలిపివేసినట్లు తెలిపారు.అపరిచితుల నుంచి వచ్చే లింకులు, అనుమానాస్పద అనువర్తన ఫైళ్లను తెరవకుండా ప్రజలు జాగ్రత్త వహించాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, వన్‌టైమ్ పాస్‌వర్డ్, వ్యక్తిగత గుర్తింపు సంఖ్య, రహస్య సంకేతాలను ఎవరితోనూ పంచుకోవద్దన్నారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.




# 23 సార్లు రక్త దానం చేసిన రామకృష్ణ.

## రామకృష్ణ కు పలువురి ప్రశంసలు

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :

సదాశివపేట మండలంలోని నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా బ్రహ్మకుమారీస్ సంగారెడ్డి ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం లో పాల్గొని తన 23వ సారి రక్తదానం చేసాడు.రామకృష్ణ ఇప్పటి వరకు 23 సార్లు రక్తదానం చేయడం తో పాటు పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా ఉపాధ్యాయులు బోధనలోనే కాకుండా సమాజ సేవలో కూడా ముందు ఉంటారని నిరూపించారు.

ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ...

“రక్తదానం మించిన దానం మరొకటి లేదు. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుంది. తాను ఇప్పటివరకు 23 సార్లు రక్తదానం చేశానని, రక్తదానం చేసిన ప్రతిసారీ ఒక కొత్త ప్రాణానికి సహాయం చేశానన్న తృప్తి కలుగుతుందన్నారు.ఉపాధ్యాయుడిగా పిల్లలకు విద్యా బోధనతో పాటు సమాజానికి ఆదర్శంగా ఉండాలని, అందుకే విశ్వ బంధుత్వ దినోత్సవం రోజున బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నానని తెలిపారు.ప్రతి ఆరోగ్యవంతుడైన వ్యక్తి సంవత్సరానికి కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలన్నారు. దీనివల్ల ఆరోగ్యానికి ఏ హాని లేదు, పైగా కొత్త రక్త కణాలు ఉత్పత్తి అవుతాయన్నారు. యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అదేవిధంగా పలు సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.“ఈ సందర్భంగా బ్రహ్మ కుమారీస్ నిర్వాహకులు రామకృష్ణను షీల్డ్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్వకెట్,మాజీ మండల విద్యాధికారి అంజయ్య, బికె అన్నపూర్ణ, బికె రాధిక,ఆదర్శ జిమాక్స్ కాలనీ అధ్యక్షులు యేసయ్య,బికె జగదీశ్వర్,బి కె రాజవర్ధన్ రెడ్డి,వైద్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.రక్త దానం చేసిన రామకృష్ణ ను ప్రజా ప్రతినిధులు,మండల విద్యాధికారి శంకర్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు రాజశ్రీ,పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు.







# యూపీఎస్సీ సీఏపీఎఫ్ పరీక్షలో కల్హేర్ యువకుడికి 58వ ర్యాంక్.

## అభినందించిన కాంగ్రెస్ పార్లమెంటరీ ఇంచార్జ్ నీలం మధు .

కల్హేర్: 25.ఆగస్టు. ప్రజా జ్యోతి.

కల్హే ర్ మండలంలోని పోమ్యా నాయక్ తండాకు చెందిన యువకుడు భాస్కర్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ ) నిర్వహించిన సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ (కాపఫ్ ) పరీక్షల్లో సత్తా చాటారు. దేశవ్యాప్తంగా 58వ ర్యాంక్ సాధించడంతో పాటు ఎస్టీ కేటగిరీలో ప్రథమ ర్యాంక్ సాధించి అసిస్టెంట్ కమాండెంట్‌గా ఎంపికయ్యారు. భాస్కర్ తన విజయానికి కృషి, పట్టుదలతో పాటు కోచింగ్ సమయంలో ఆర్థిక సహాయం, ప్రోత్సాహం అందించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ నీలం మధుకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అందించిన సహకారం ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. భాస్కర్ విజయంపై నీలం మధు అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణమని, ఆయన విజయం ఇతర యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.



# రూ.2.50 లక్షల ఎల్వోసీ చెక్కు అందజేత

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 25:

పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణానికి చెందిన పుసిని రాజు కుమారుడు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం మంజూరైన రూ.2,50,000 లక్షల ఎల్వోసీ చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. బాలుడు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ముఖ్య నాయకులు జైపాల్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ..

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో- బి సురేష్

కల్హేర్: 25.ఆగస్టు ప్రజా జ్యోతి.

కల్హేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఈవో సురేష్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. తెలుగు, ఆంగ్లం, గణితంలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి ప్రావీణ్యాన్ని తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని ఎంఈవో సూచించారు.



# గంగారంలో ఘనంగా వనమహోత్సవం..

## - పచ్చదనం పరిరక్షణకు సర్పంచ్ సరిత అశోక్ పిలుపు..

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా గంగారం గ్రామంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సరిత అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలని సర్పంచ్ సరిత అశోక్ సూచించారు.

**మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణ కూడా ముఖ్యం**

వనమహోత్సవం సందర్భంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను గ్రామస్తులు తీసుకోవాలని ఆమె కోరారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం అందుతుందని తెలిపారు. గ్రామంలో ఖాళీ ప్రదేశాలు, రహదారుల వెంట, ప్రభుత్వ స్థలాల్లో మరిన్ని మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామాన్ని పచ్చదనంతో కళకళలాడేలా చేయడానికి పంచాయతీ తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.



**పచ్చని గ్రామమే లక్ష్యం**

ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే కాకుండా, పచ్చదనం ప్రాధాన్యతపై చైతన్యం కలిగించారు. వనమహోత్సవ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రవి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గోపాల్, వార్డు సభ్యులు, గ్రామస్తులు మొక్కల సంరక్షణకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# విద్యార్థులతో వన మహోత్సవం

**రాయికోడ్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)**

మండల పరిధిలోని అల్లాపూర్ లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు విరివిగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. చెట్ల పెంపకం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గడంతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు. పాఠశాల ఆవరణను పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.



# జర్నలిస్టుల సమస్యలపై గళమెత్తిన స్వర్గీయ పి. కిష్టారెడ్డి





ఎమ్మెల్యేను సన్మానిస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ నేతలు

**కల్హేర్. 25.ఆగస్టు. ప్రజా జ్యోతి.**

నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ స్వర్గీయ బహుజన బడుగు వర్గాల మహానేత పి కిష్టారెడ్డి జ్ఞాపకములో , జూలై 26, 2015: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేసిన స్వర్గీయ పి. కిష్టారెడ్డి సేవలను జర్నలిస్టులు స్మరించుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఆయన చూపిన చొరవను కొనియాడారు. జర్నలిస్టులకు తగిన స్థాయిలో స్థలాలు కేటాయించడంతో పాటు, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ జిల్లా జర్నలిస్టు నాయకుడు వై. ప్రభాకర్, రాష్ట్ర నాయకులు బసప్పయ్య, అమృత్, వెంకటానంద్, ఎం. ఖైసర్, పండరి, షాహిద్ అలీ సంగ్రామ్, అంజాద్ అలీ బేగ్ తదితరులు 26 జూలై 2015న అప్పటి ఎమ్మెల్యే పి. కిష్టారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా స్వీకరించిన పి. కిష్టారెడ్డి, వాటి పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలను అసెంబ్లీ వేదికగా ప్రస్తావించిన తొలి వ్యక్తుల్లో ఆయన ఒకరని ఈ సందర్భంగా జర్నలిస్టులు గుర్తుచేసుకున్నారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి హక్కుల కోసం ఆయన చేసిన కృషి అభినందనీయమని పేర్కొంటూ, పి. కిష్టారెడ్డి ఇక మన మధ్య లేకపోవడం జర్నలిస్టు లోకానికి తీరని లోటని అన్నారు. ఆయన అందించిన సేవలు ఎప్పటికీ స్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. స్వర్గీయ పి. కిష్టారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని జర్నలిస్టులు ఆకాంక్షించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని వారు పేర్కొన్నారు.

# బిజెపి లీగల్ కన్వీనర్ గా బసవరాజ్

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :**

బిజెపి లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ గా నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ న్యాయవాది బసవరాజ్ ను జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి నియమించారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు సూచనల మేరకు వివిధ విభాగాలకు కన్వీనర్లను నియమించారు. దీనిలో అతి ముఖ్యమైన లీగల్ సెల్ విభాగానికి సీనియర్ న్యాయవాది బసవరాజును ఎంపిక చేశారు. అందరికీ అందుబాటులో ఉంటూ, బిజెపి బలోపేతం చేయడానికి పాటుపడుతున్నందు వల్లనే తనకు ఈ అవకాశం దక్కిందని ఈ సందర్భంగా బసవరాజు పేర్కొన్నారు. తనను ఎంపిక చేసిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం మరింతగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



# మాటూర్‌లో ఘనంగా వన మహోత్సవం

**రాయికోడ్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**



మండలంలోని మాటూర్ గ్రామంలో మంగళవారం వన మహోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ అభి బాబి ఆధ్వర్యంలో గ్రామంలోని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు విస్తృతంగా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జావిద్ పాషా, కాంగ్రెస్ నాయకులు మక్సూద్, ఏఈఓ శివకుమార్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.